RNI NO. 2011/39006


# పబ్లిక్ టుడే

దిన పత్రిక జనం కోసం

అనంతపురం
శ్రీ సత్యసాయి జిల్లా

సంపుటి : 3 సంచిక 60 సోమవారం 30 మార్చి 2026

పబ్లిషర్ : రాజారెడ్డి - కసవనూరు, వెదురుకుప్పం మండలం, చిత్తూరు జిల్లా



తెప్పపై శ్రీ మలయప్పస్వామి అభయం




## బొల్లినేని రాజీనామా చేయాలి

- భూమన కరుణాకర్‌రెడ్డి
- చక్కర్లు కొడుతున్న వీడియోలు
- కామ నాయుడు అంటూ ఎద్దేవా
- చంద్రబాబు స్పందించాలి
- ప్రజా జీవితంలో ప్రశ్నలు తప్పవు

**తిరుపతి పబ్లిక్ టుడే :** టిటిడి చైర్ బొల్లినేని రాజగోపాల్ నాయుడు ( బి ఆర్ నాయుడు) కి సంబంధించిన కొన్ని వీడియోలు, ఫొటోలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. ఈ నేపథ్యంలో టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి..బీఆర్ నాయుడుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. టీటీడీ చైర్మన్ పదవికి రాజీనామా చేయాల్సిందేనని డిమాండ్ చేశారు.టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి తాజాగా తాడేపల్లిలో మీడియాతో మాట్లాడుతూ..'సోషల్ మీడియా కనిపిస్తున్న నిన్నటి దృశ్యాలతో హిందువుల హృదయాలు మండిపో తున్నాయి. 94 సంవత్సరాల టీటీడీ పాలక మండలి చరిత్రలో ఎన్నడూ లేని విధంగా అనైతిక చర్యలకు పాల్పడుతున్న వ్యక్తిని చైర్మన్‌గా

2 లో

## కోర్టు సముదాయాలు ఆసుపత్రుల్లా.. పనిచేయాలి

భారత సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్



9 లో

## కరుణాకర్‌రెడ్డి అవినీతిని బయట పెడుతా

- భూమనకు బీఆర్ బొల్లినేని వార్నింగ్
- జగన్ భార్య లేకుండా తిరుమల వచ్చారు
- కొన్ని పాత ఫోటోలను మార్ఫిగ్ చేశారు
- భూమనను వదిలి పెట్టను

**తిరుపతి, పబ్లిక్‌టుడే:** టిటిడి మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డికి చైర్మన్ బొల్లినేని రాజగోపాల్ నాయుడు (బీ ఆర్ నాయుడు) (స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. భూమన చేసిన దుర్మార్గాలు బయటకు వస్తాయని భయపడి టిటిడి చైర్మన్ అయిన మొదటి రోజు నుంచి తనను రాజీనామా చేయమంటున్నారని ధ్వజ మెత్తారు. ఇవ్వన్నీ బయటకు వస్తే

2 లో



## కరుణాకర్‌రెడ్డి అవినీతిని

# బయట పెడుతా

(మొదటి పేజీ తరువాయి)
తిరుపతి ప్రజలే కరుణాకర్‌రెడ్డిని తరిమి తరిమి కొడతారని హెచ్చరించారు. తాను వ్యాపారస్థుడినని తనకు ఎన్నో అవకాశాలు వచ్చినా వద్దని దేవిని సేవ కోసం వచ్చానని చెప్పారు. తిరుచానూరు రోడ్డులోని గ్రాండ్ రిడ్జ్‌లో ఆదివారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ నాయుడు మీడియాతో మాట్లాడారు. టీటీడీ శ్రీవారి దర్శనానికి సంబంధించి భారీగా టికెట్లు అమ్ముకున్నారని ఆరోపించారు. ఆ వివరాలు అన్ని తన వద్ద ఉన్నాయని తెలిపారు. ఇవ్వన్నీ బయట పెడుతానని వార్నింగ్ ఇచ్చారు. ఎన్ని స్కాములు ఉంటే అన్నీ బయట పెడతానని చెబితే సీఎం చంద్రబాబు తనను ఆ పారని అన్నారు. తిరుమల పవిత్రత దెబ్బ తీయొద్దని తాను తగ్గేదేలేదని హెచ్చరించారు. చౌకబారు రాజకీయాలు వద్దని బి ఆర్ నాయుడు హితవు పలికారు. శ్రీవారికి పట్టువస్త్రాల సమర్పణకు వారు భార్యతో రాలేదని తాను వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని ప్రశ్నించానని తెలిపారు. దాని వల్ల వారికి బాధ కలుగుతుందని భార్య లేకపోతే వేరే సంగతి. మాజీ సీఎం రాజశేఖర్‌రెడ్డి శ్రీవారికి పట్టువస్త్రాల సమర్పణకు భార్యతో రాలేదు. జగన్ కూడా భార్యతో రాలేదు. తాను ఒక మహిళతో ఉన్న కొన్ని ఫొటోలూ 20, 25 ఏళ్ల కింద దిగినవని చెప్పారు. 30 ఏళ్లుగా పరిచయాలున్నాయి. వారి ఇంటికి మేము వెళతాము మా ఇంటికి వారు వస్తారు. నేను ఇలాంటి పిచ్చి పిచ్చి పనులు చేసే వాడిని కాదు. మార్ఫింగ్ చేస్తే ఊరుకునేది లేదు. వీడియోలో ఒకటి, రెండు చోట్ల మార్ఫింగ్ చేశారు. 20 ఏళ్ల కింద ఫొటోలనూ ఈ రోజు, నిన్న జరిగినట్లు చెబుతున్నారు. బాధితులు కూడా ఈ విషయంపై హైదరాబాద్‌లో ఫిర్యాదు చేస్తున్నారు. వాస్తవాలను ఫిర్యాదు చేశానని, మరో అరగంటలో ఎఫ్ఐఆర్ వస్తుంది. ఆ వీడియోల్లో వల్గారిటీ ఏమి ఉంది. ఫిర్యాదు చేస్తే నా ఫ్యామిలీ చేయాలని.. లేదా ఆ వీడియోల్లో ఉన్నవారు చేయాలి. రేపు వన్ మేన్ కమిషన్ వస్తోంది. దాన్ని డైవర్ట్ చేయటానికే ఇదంతా చేస్తున్నారు. దొంగలకు డైవర్షన్ పాలిటిక్స్ తెలుసు. లీగల్‌గా ఫైట్ చేస్తా.. ఇలాంటి బెదిరింపులకు భయపడను. నేను మీడియాలో ఉన్నా... నీకు... సుబ్బారెడ్డికి చుక్కలు చూపిస్తా' అని బీఆర్ నాయుడు హెచ్చరించారు. చెన్నైకి పోయి కరుణాకర్ రెడ్డి, సుబ్బారెడ్డి ఏమి చేశారో బయట పెట్టమంటారా..?, ఏ ఫైల్ చూసినా అన్నీ దొంగ లెక్కలేనని బీఆర్ నాయుడు ఆరోపించారు.

# బొల్లినేని రాజీనామా చేయాలి

(మొదటి పేజీ తరువాయి)
నియమించారు. ఘటన తర్వాత మౌనంగా టీటీడీ చైర్మన్ పదవికి రాజీనామా చేయాల్సింది. ఈ నెపాన్ని వైఎస్సార్‌సీపీపై నెట్టాలనే కుట్ర మీలో కనిపిస్తోంది. రాసలీలల వీడియోలతో హిందువులంతా నిర్ఘాంతపోయారు.. నివ్వెరపోయారు. వాత్సాయనుడికి వారసుడు ఈ నాయుడు. మా హయాంలో జస్ట్ వాయిస్ బయటికి వస్తేనే పృథ్వీతో రాజీనామా చేయించాం.మా నాయకుడు వైఎస్ జగన్ గురించి బీఆర్ నాయుడు దారుణంగా మాట్లాడాడు. వైఎస్ జగన్ గురించే కాదు.. ఆయన కుటుంబంపై కూడా దారుణంగా మాట్లాడాడు. దీనికి ప్రతిఫలంగా దేవుడే.. బీఆర్ నాయుడికి శిక్ష వేశారు. వీడియోలు, ఫొటోలు బయటికి రావడం భగవంతుడి వేసిన శిక్షే. విజయనగర కాలంలో ప్రధాన అర్చకుడు తప్పు చేస్తే తల నరికేశారు. పాపాల ఊబిలో చిక్కుకున్న బీఆర్ నాయుడిని చంద్రబాబు ఏం చేస్తారు?. చంద్రబాబుకు భక్తి అనేది ఒక నాటకమే. బీఆర్ నాయుడిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలి. దేవుడితో ఆటలొద్దు.. ఇది భగవంతుడు వేసిన అత్యంత భయానక శిక్ష ఇది. టీటీడీ ఆఫీసులో కూడా ఇలాంటి కార్యక్రమాలే చేస్తున్నారా?

అని సోషల్ మీడియా బీఆర్ నాయుడిని అడుగుతోంది. పవనానంద స్వామి, ఓ మహా పురుషా.. దీనిపై స్పందించండి. బీఆర్ నాయుడిని పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తున్నాం.బీఆర్ నాయుడు కాదు.. కామ నాయుడు.. ఆయన కామ క్రీడలు సోషల్ మీడియాలో ప్రపంచమంతా తెలిసిపోయింది. అలాంటి వ్యక్తిని టీటీడీకి చైర్మన్‌గా నియమించారు. ఆయన బీఆర్ నాయుడు కాదు.. కామ నాయుడుగా మారాడు. ఆ వీడియోలు ఏఐ అని బీఆర్ నాయుడు చెప్తున్న మాట అబద్దం. నేను కొందరు ఏఐ నిపుణులతో మాట్లాడాను. ఆ వీడియోలు కరెక్టేనని చెప్పారు. బీఆర్ నాయుడుకి సిగ్గు ఉంటే మౌనంగా రాజీనామా చేసి పక్కకు వెళ్లాలి. అలా చేయకపోగా తన వర్గపు మీడియా ద్వారా ఎదురుదాడి చేయటం సిగ్గుచేటు.

డీప్ ఫేక్ వీడియోలు అంటూ తప్పించుకోవాలనుకుంటే కుదరదు. పోలీసులకు కూడా అనైతిక బురదను అంటించే ప్రయత్నం చేస్తున్నారు. లడ్డూ ప్రసాదంపై అనుచిత వ్యాఖ్యలు చేసిన పాపం ఊరికే పోదు. బీఆర్ నాయుడు హిందూ ధర్మం అనే ఛానల్ కూడా నడుపుతున్నారు. వీఐపీలకు దేవుడి దర్శనం చేయించి వారితో తమ ఖాతాలో డబ్బులు వేయించుకుంటున్నారన్న అనుమానం కలుగుతోంది' అని వ్యాఖ్యలు చేశారు

# తెప్పపై శ్రీ మలయప్పస్వామి అభయం


**తిరుపతి పబ్లిక్ టుడే;** తిరుమలలో శ్రీవారి సాలకట్ల తెప్పోత్సవాల్లో నాలుగో రోజు ఆదివారం రాత్రి శ్రీదేవి భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామివారు తెప్పపై భక్తులకు అభయమిచ్చారు. ముందుగా స్వామి, అమ్మవారి ఉత్సవమూర్తులను శ్రీవారి ఆలయ నాలుగు మాడ వీధుల్లో ఊరేగించి శ్రీవారి పుష్కరిణి వద్దకు తీసుకొచ్చారు. విద్యుద్దీపాలతో సర్వాంగ సుందరంగా అలంకరించిన తెప్పపై రాత్రి 7 గంటల నుండి 8 గంటల వరకు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామివారు ఆశీనులై పుష్కరిణిలో ఐదు చుట్లు విహరించి భక్తులను అనుగ్రహించారు. మంగళవాయిద్యాలు, వేదపండితుల వేదపారాయణం, అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారుల సంకీర్తనల మధ్య తెప్పోత్సవం నేత్రపర్వంగా జరిగింది. ఈ తెప్పోత్సవంలో తిరుమల చినజీయర్ స్వామి, అదనపు ఈఓ వెంకయ్య చౌదరి, డిప్యూటీ ఈవో లోకనాథం, పేష్కార్ రామ కృష్ణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# రాయలసీమ ఎత్తిపోతల సాధనే లక్ష్యం

**- కడపలో గ్రేటర్ రాయలసీమ వైస్సార్సీపీ నాయకుల కీలక సమావేశం**

**- సమావేశంలో మాజీ పార్లమెంటు సభ్యులు తలారి రంగయ్య**



**కళ్యాణ దుర్గం, పబ్లిక్ టుడే:** రాయలసీమ ప్రాంత ప్రయోజనాలను కాపాడుకోవడమే లక్ష్యంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నడుం బిగించింది. రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ, భవిష్యత్ కార్యాచరణను రూపొందించేందుకు ఆదివారం కడప నగరంలోని మేడా కన్వెన్షన్ హాల్‌లో గ్రేటర్ రాయలసీమ వైస్సార్సీపీ నాయకులు రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అనంతపురం మాజీ పార్లమెంట్ సభ్యులు, కళ్యాణదుర్గం నియోజకవర్గ సమన్వయకర్త తలారి రంగయ్య పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం రాయలసీమ ప్రాజెక్టుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, సీమ ప్రయోజనాలను ఇతర రాష్ట్రాలకు తాకట్టు పెడుతున్నారని విమర్శించారు. రాయలసీమకు ప్రాణప్రదమైన ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేసే వరకు తమ పోరాటం ఆగదని ఆయన స్పష్టం చేశారు. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి హయాంలో ఈ ప్రాజెక్టు పనులు వేగంగా జరిగాయని, ప్రస్తుత ప్రభుత్వం రాజకీయ కక్షతో పనులను నిలిపివేసిందని నేతలు ఆరోపించారు. ఈ ప్రాజెక్టు సాధన కోసం ప్రజలను భాగస్వాములను చేస్తూ భారీ ఉద్యమానికి సిద్ధమవుతున్నట్లు నాయకులు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షులతో పాటు ఉమ్మడి రాయలసీమ జిల్లాల కీలక నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# కొండూరులో గ్రామసభ ఏర్పాటు చేసిన పోలీసులు

**- నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించిన సిఐ**



**లేపాక్షి, పబ్లిక్ టుడే :** శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ ఐపీఎస్ ఆదేశాల మేరకు, డీఎస్పీ కే వి మహేష్ పర్యవేక్షణలో హిందూపురం రూరల్ పరిధిలో నేరాలు పై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు రూరల్ సీఐ జనార్దన్ తెలిపారు. ఆదివారం సాయంత్రం లేపాక్షి పోలీస్ స్టేషన్ పరిధిలోని కొండూరు గ్రామంలో ఎస్.ఐ. నరేంద్ర , సిబ్బందితో కలిసి గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా సి ఐ జనార్ధన్ మాట్లాడుతూ ఈ గ్రామసభలో గ్రామ ప్రజలకు ఆస్తి నేరాలు, సైబర్ నేరాలు, అక్రమ కార్యకలాపాలు, శాంతి భద్రతలకు సంబంధించిన వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. పోలీసులతో ప్రజలు సమన్వయంతో పనిచేయడం ఎంత ముఖ్యమో, అనుమానాస్పద కార్యకలాపాలను వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వడం, ట్రాఫిక్ నిబంధనలు, భద్రతా నియమాలు పాటించాల్సిన అవసరాన్ని వివరించారు. నేరాల నుంచి తమను తాము ఎలా రక్షించుకోవాలో సంబంధించిన నివారణ చర్యలపై కూడా స్పష్టంగా అవగాహన కల్పించారు. ప్రజలకు మరింత సులభంగా అర్థమయ్యే విధంగా, దీర్ఘకాలిక ప్రభావం కోసం, నేరాలపై అవగాహన సందేశాలు మరియు జాగ్రత్తల సూచనలతో కూడిన ఫ్లెక్సీల రూపంలో బ్యానర్‌ను గ్రామసభ నిర్వహించి ప్రజలకు వివరించారు. గ్రామసభ ముగిసిన అనంతరం, ఆ ఫ్లెక్స్ బ్యానర్‌ను గ్రామంలో ప్రముఖ ప్రదేశంలో ఏర్పాటు చేసి, ప్రజలు తరచుగా చూసి ఆ సూచనలను పాటించే విధంగా చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామ ప్రజల్లో నేరాలపై అవగాహన పెంచడంతో పాటు, పోలీస్, ప్రజల మధ్య విశ్వాసాన్ని మరింత బలోపేతం చేయడమే లక్ష్యమని సిఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.




# చంద్ర గ్రహణం కారణంగా లేపాక్షి ఆలయం మూసివేత



**లేపాక్షి, పబ్లిక్ టుడే :** శ్రీ సత్యసాయి జిల్లా లేపాక్షి లో గల ప్రపంచ ప్రసిద్ధిగాంచిన శ్రీ వీరభద్ర స్వామి దేవాలయము ఈనెల 3వ తేదీన మంగళవారం రోజు సంభవించు చంద్రగ్రహణము కారణంగా నిత్యపూజల అనంతరం ఉదయం 8:30 గంటలకు దేవాలయం తలుపులు మూసివేయబడతాయని బాలయ్య గారి నిర్వహణ అధికారి ఎం హెచ్ నరసింహామూర్తి తెలిపారు. మరలా దర్శనం 4 వ తేదీ బుధవారం ఉదయం 7 గంటలకు ఆలయ శుద్ధి, అభిషేకాల అనంతరం 8 గంటల నుండి భక్తులకు యధావిధిగా దర్శనమ ఉంటుందని విషయం భక్తులు గమనించాలని తెలిపారు.

# అభాగ్యులకు అండగా మంత్రి సవిత

**- పెనుకొండలో వికలాంగులకు ట్రై సైకిళ్ల పంపిణీ**



**పెనుకొండ, పబ్లిక్ టుడే :** వికలాంగుల సంక్షేమానికి తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత, జౌళి శాఖల మంత్రి సవిత పేర్కొన్నారు. పెనుకొండలోని క్యాంప్ కార్యాలయం లో నియోజకవర్గానికి చెందిన ఐదుగురు వికలాంగులకు మంత్రి స్వయంగా ట్రై సైకిళ్లను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. శారీరక వైకల్యం ఉన్నప్పటికీ ఆత్మస్థైర్యంతో ముందుకు సాగే వారికి ప్రభుత్వం ఎల్లప్పుడూ తోడ్పాటు నందిస్తుందని తెలిపారు. రవాణా సౌకర్యం లేక ఇబ్బంది పడుతున్న వారి అవసరాలను గుర్తించి, ఈ సైకిళ్లను పంపిణీ చేయడం జరిగిందని ఆమె వివరించారు. లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ జీవనోపాధిని మెరుగుపరుచు కోవాలని కోరారు. తమ కష్టాలను గుర్తించి చేరదీసిన మంత్రి కి లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి కార్యాలయ సిబ్బంది, కూటమి నాయకులు, స్థానిక కార్యకర్తలు పాల్గొన్నారు

# జాతీయ రహదారిపై ప్రమాదం



**కళ్యాణదుర్గం, పబ్లిక్ టుడే :** అనంతపురం నుంచి రాయదుర్గం వెళ్తున్న ఆర్టీసీ బస్సు, ఎదురుగా వస్తున్న కారును బలంగా ఢీకొట్టింది. మృతులు: ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న ముగ్గురు వ్యక్తులు (ఇద్దరు పురుషులు, ఒక మహిళ) అక్కడికక్కడే మృతి చెందారు. పోలీసుల చర్యలు: సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కారణం: అతివేగం లేదా అజాగ్రత్తగా వాహనం నడపడమే ఈ ప్రమాదానికి కారణమని ప్రాథమికంగా భావిస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నరు.

## ఘనంగా మారెమ్మ స్వామి విగ్రహ ప్రతిష్ఠ



**నార్పల, పబ్లిక్ టుడే:** మండల కేంద్రమైన నార్పల లోని పులుసుల నూతల రోడ్లో ఆదివారం ఘనంగా మారెమ్మ స్వామి విగ్ర పునః ప్రతిష్ట నిర్వహించారు.. వేద పండితులచే ప్రత్యేక హోమాలు అభిషేకాలు గత మూడు రోజుల నుంచి నిర్వహించి అమ్మవారిని గ్రామోత్సవం నిర్వహించారు ఆదివారం గుణ ప్రతిష్ట చేసి అమ్మవారికి కుంకుమార్చన నిర్వహించారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. అధిక సంఖ్యలో భక్తాదులు పాల్గొని మారెమ్మ స్వామిని దర్శించుకుని టెంకాయలు పూలు సమర్పించారు. అనంతరం భక్తాదులకు అన్నదాన కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో గవ్వల వీధి కాలనీ పెద్దలు, భక్తాదులు పాల్గొన్నారు.

## టిప్పర్ ఢీకొని బీటెక్ విద్యార్థి దుర్మరణం



**బత్తలపల్లి, పబ్లిక్ టుడే:** బెంగళూరులో శనివారం సాయంత్రం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో సత్యసాయి జిల్లా బత్తలపల్లి మండలం ఈదుల ముష్టూరు గ్రామానికి చెందిన బీటెక్ విద్యార్థి రఘువంశీ మృతి చెందారు. స్థానికులు తెలిపిన సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మండల పరిధిలోని ఈదుల ముష్టూరు గ్రామానికి చెందిన మాజీ బీఎస్ఎఫ్ జవాన్ నరసింహులు కుమారుడు రఘువంశీ, బెంగళూరులోని ఆలియన్స్ యూనివర్శిటీలో బీటెక్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. శనివారం సాయంత్రం కళాశాల ముగించుకుని తన ద్విచక్ర వాహనంపై రూంకు వెళు ్తండగా, వెనుక నుంచి అతివేగంగా వచ్చిన టిప్పర్ రఘువంశీ వాహనాన్ని బలంగా ఢీ కొన్న సంఘటనలో రఘువంశీ అక్కడికక్కడే మృతి చెందాడు. బెంగళూరులోని పంచనామా అనంతరం మృతి దేహాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఆదివారం ఈదుల ముష్టూరులో రఘువంశీ అంత్యక్రియలు నిర్వహించారు. దీంతో గ్రామంలో విషాదఛాయలో అలుముకున్నాయి.

## ద్విచక్రవాహనాన్ని ఢీ కొన్న కారు






**బత్తలపల్లి, పబ్లిక్ టుడే :** మండల పరిధిలోని రామాపురం గ్రామం వద్ద ద్విచక్రవాహోనాన్ని కారు ఢీ కొన్న ప్రమాదంలో వ్యక్తికి తీవ్రగాయాల పాలయ్యారు. ఆదివారం బత్తలపల్లి పోలీసులు తెలిపిన వివరాలు మేరకు మండల పరిధిలోని రామాపురం దగ్గర మదనపల్లికి చెందిన ఎంవి కృష్ణమనాయుడు కోళ్ల ఫారంలో అస్సాంకు చెందిన జహ్రుల్ ఇస్లాం పని చేస్తున్నాడు. ఆయన ద్విచక్రవాహనంలో వెలుతుండగా వెనుక వైపు వస్తున్న కారు ఢీ కొంది. ఈ ప్రమాదంలో ద్విచక్రవాహనంలో వెలుతున్న అస్సాంకు చెందిన వ్యక్తికి తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు వెంటనే అతనిని స్థానిక ఆర్డిటి హాస్పిటల్ కు తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్లి వివరాలను ఆరా తీసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# అరటితోటకు నిప్పు

**- మూడు ఎకరాల్లో అరటి పంట దగ్ధం - రెండు లక్షలు దాకా నష్టం**



**బత్తలపల్లి, పబ్లిక్ టుడే :** పంట చేతికందే సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు వైసిపి నాయకుడి సాగు చేస్తున్న అరటి పంటకు నిప్పు పెట్టడంతో రెండకరాల్లో అరటి చెట్లు దగ్ధం కాగా, దాదాపు రెండు లక్షల రూపాయల దాకా నష్టం సంభవించినట్లు బాధిత రైతు సింగమనేని వెంకటేష్ తెలిపారు. బాధిత రైతు తెలిపిన సమాచారం మేరకు బత్తలపల్లి మండలం మాల్యవంతం గ్రామానికి చెందిన వైసిపి నాయకుడు సింగమనేని వెంకటేష్ తనకున్న ఐదు ఎకరాల్లో దాదాపు 6 వేలకు పైగా అరటి మొక్కలను సాగు చేశారు. ఇందులో తొలి పంట కోత అయింది. తదుపరి రెండవ పంట చేతికి వచ్చింది. ఈ నేపథ్యంలో ఆదివారం సాయంత్రం పాలం వద్దకు రైతు కుమారుడు వెలుతుండగా పాలంలో మంటలు గమనించి వెంటనే తన తండ్రికి సమాచారం అందించారు. వెంటనే ఆయన గ్రామస్తులతో కలిసి పొలం వద్దకు చేరుకుని మంటలను ఆర్పే ప్రయత్నం చేసి, ధర్మవరం అగ్నిమాపక శాఖకు సమాచారం అందించారు. ఈ లోపు దాదాపు మూడు ఎకరాల్లో నాలుగు వేల అరటి మొక్కలు కాలిపోయాయి. చేతికందివచ్చిన అరటి గెలలు కూడా కాలిపోయాయి. అదేవిధంగా టమోటా పంట సాగు చేయడానికి ఏర్పాటు చేసిన ల్యాటర్ కూడా కాలిపోయిందని, తద్వారా దాదాపు రెండు లక్షల రూపాయల దాకా నష్టం వాటిల్లినట్లు తెలిపారు. ఈ సందర్భంగా భాదిత రైతు మాట్లాడుతూ పంటను కూడా హోలీ పండుగ అనంతరం కోత కోయనున్నట్లు తెలిపారు. ఇంతలో ఆదివారం సాయంత్రం ఎవ్వరో గుర్తు తెలియని వ్యక్తులు పొలంలో నిప్పు పెట్టినట్లు తెలుస్తోందన్నారు. మంటలు వ్యాపించి ఉంటే బయట ప్రాంతం నుంచి కాలిపోయిన గుర్తులు ఉండాలి అలా కాకుండా పాలంలో నుండే కాలినట్లు గుర్తించామన్నారు. ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టి ఉంటారని అనుమానం వ్యక్తం చేశారు. సమాచారం అందుకున్న బత్తలపల్లి పోలీసులు సంఘటనానికి చేరుకొని సంఘటనా స్థలాన్ని పరిశీలించి వివరాలను సేకరించారు.

## ఐపార్సపల్లి - కుర్లపల్లి గేట్

# నూతన బీటీ రోడ్డు పనులకు భూమి పూజ

**- దశాబ్దాల నిరీక్షణకు తెర - ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర**



**కళ్యాణదుర్గం, పబ్లిక్ టుడే :** నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా మారుమూల గ్రామాల మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర పేర్కొన్నారు. ఆదివారం మండల పరిధిలోని పలు అభివృద్ధి పనుల్లో భాగంగా, ఐపార్సపల్లి నుండి కుర్లపల్లి గేట్ వరకు నిర్మించనున్న నూతన బీటీ (బీటీ ) రోడ్డు పనులకు ఆయన శాస్త్రోక్తంగా భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, "గ్రామం ఏర్పడిన నాటి నుండి నేటి వరకు కేవలం మట్టి రోడ్డుగానే ఉన్న ఈ మార్గానికి నేడు బీటీ రోడ్డు భాగ్యం కలగడం సంతోషంగా ఉంది. ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించి, ప్రజల రవాణా కష్టాలను తీర్చడమే మా ప్రభుత్వ లక్ష్యం," అని అన్నారు. యుద్ధ ప్రాతిపదికన పనులు: భూమిపూజ పూర్తయిన వెంటనే పనులు ప్రారంభించి, కేవలం 15 రోజుల్లోనే బీటీ రోడ్డు నిర్మాణం పూర్తి చేయాలని అధికారులను, కాంట్రాక్టర్లను ఎమ్మెల్యే ఆదేశించారు.

**అభివృద్ధి బాటలో నియోజకవర్గం:** మండలం అంతటా శిథిలావస్థకు చేరిన రోడ్లకు కొత్త రూపం ఇచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేశామని ఆయన వెల్లడించారు. కృతజ్ఞతలు: ఈ సందర్భంగా స్థానిక ప్రజలు, నాయకులు తమ చిరకాల వాంఛను నెరవేరుస్తున్నందుకు ముఖ్యమంత్రికి, ఉప ముఖ్యమంత్రికి, ఎమ్మెల్యే సురేంద్రకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, అధికారులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తెప్పపై శ్రీ మలయప్పస్వామి అభయం



**తిరుపతి, పబ్లిక్ టుడే:** తిరుమలలో శ్రీవారి సాలకట్ల తెప్పోత్సవాల్లో నాలుగో రోజు ఆదివారం రాత్రి శ్రీదేవి భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామివారు తెప్పపై భక్తులకు అభయమిచ్చారు. ముందుగా స్వామి, అమ్మవారి ఉత్సవమూర్తులను శ్రీవారి ఆలయ నాలుగు మాడ వీధుల్లో ఊరేగించి శ్రీవారి పుష్కరిణి వద్దకు తీసుకొచ్చారు. విద్యుద్దీపాలతో సర్వాంగ సుందరంగా అలంకరించిన తెప్పపై రాత్రి 7 గంటల నుండి 8 గంటల వరకు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామి వారు ఆశీనులై పుష్కరిణిలో ఐదు చుట్లు విహరించి భక్తులను అనుగ్రహించారు. మంగళవాయిద్యాలు, వేదపండితుల వేదపారాయణం, అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారుల సంకీర్తనల మధ్య తెప్పోత్సవం నేత్రపర్వంగా జరిగింది. ఈ తెప్పోత్సవంలో తిరుమల చినజీయర్ స్వామి, అదనపు ఈఓ వెంకయ్య చౌదరి, డిప్యూటీ ఈవో లోకనాథం, పేష్కార్ రామ కృష్ణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# అంగన్వాడీలకు వేతనాలు పెంచింది చంద్రబాబే

- మీ డిమాండ్లపై ప్రభుత్వం సానుకూలంగా ఉంది
- అంగన్వాడీలంతా అర్థం చేసుకోవాలని పరిటాల శ్రీరామ్ పిలుపు
- గత ప్రభుత్వానికి ఈ ప్రభుత్వానికి తేడా గమనించాలని విజ్ఞప్తి



**ధర్మవరం, పబ్లిక్ టుడే :** అంగన్వాడీలకు గతంలో ఎప్పుడూ ఎవరూ చేయని విధంగా రెండు సార్లు వేతనాలు పెంచింది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాత్రమేనని ధర్మవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. ప్రస్తుతం అంగన్వాడీలు తమ డిమాండ్ల కోసం ఆందోళన బాట పట్టిన నేపథ్యంలో ఆయన ప్రత్యేకంగా కొన్ని అంశాల గురించి ప్రస్తావించారు. గత ప్రభుత్వంలో మీకు ఎలాంటి మేలు జరిగింది.. ఇప్పుడు ఏం జరుగుతోందన్నది పునఃపరిశీలన చేసుకోవాలని శ్రీరామ్ సూచించారు. జగన్ రెడ్డి అవలంభించిన విధానాలతో రాష్ట్రంలో ఆర్థిక సంక్షోభం ఉన్నప్పటికీ అన్ని సమస్యల్ని ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు ముందుకెళ్తున్నా రన్నారు. ఈ క్రమంలో అంగన్వాడీలకు గతంలో ఇచ్చిన హామీల గురించి కూడా ప్రభుత్వం పరిశీలన చేస్తోందన్నారు. అయితే ఈ 20 నెలల కాలంతో పాటు గతంలో అంగన్వాడీలకు ఏం చేశామన్నది ఒక్కసారి వారే గమనించాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ కేంద్రాల్లో తాగునీటి సౌకర్యాలు, మరుగుదొడ్ల నిర్మాణానికి రూ.86.68 లక్షలు విడుదల చేసి, ఒక్కో కేంద్రానికి ప్రత్యేకంగా నిధులు కేటాయించిందన్నారు. అంగన్వాడీలకు ప్రతి నెల ఒకటో తేదీనని వేతనాలు అందేలా చర్యలు తీసుకుని, జీతాల ఆలస్యానికి శాశ్వతంగా చెక్ పెట్టిందన్నారు. 58,204 మంది అంగన్వాడీ వర్కర్లు, సూపర్వైజర్లు, బ్లాక్ కోఆర్డినేటర్లకు రూ.75 కోట్ల వ్యయంతో 5జి స్మార్ట్‌ఫోన్లు అందించిందన్నారు. అంగన్వాడీ కేంద్రాల హాజరు 70 శాతం నుంచి 96 శాతానికి పెరగడం కూటమి పాలనకు వచ్చిన ప్రత్యక్ష ఫలితం కనిపిస్తోందన్నారు. ఏళ్ల తరబడి అంగన్వాడీలు ఎదురుచూసిన గ్రాట్యుటీ కలను కూటమి ప్రభుత్వం నిజం చేసిన విషయాన్ని ఎవరూ మర్చిపోవదన్నారు. గ్రాట్యుటీ చెల్లింపుల కోసం 2025 ఆంధ్రప్రదేశ్ బడ్జెట్‌లోనే రూ.20 కోట్లు కేటాయించి, అధికారంలోకి వచ్చిన 9 నెలల్లోనే అంగన్వాడీలకు అండగా నిలిచిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 5,000 మినీ అంగన్వాడీ కేంద్రాలను పూర్తి స్థాయి అంగన్వాడీ కేంద్రాలుగా అప్‌గ్రేడ్ చేస్తోందన్నారు. వేతనాల పెంపు అంశాన్ని కూడా వీలైనంత వరకు అమలు చేసే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని దీనిని అంగన్వాడీలు గమనించాలని శ్రీరామ్ సూచించారు.

# ప్రభుత్వాసుపత్రికి మారు వేషంలో కలెక్టర్

- దురుసుగా ప్రవర్తించిన సిబ్బంది
- ప్రభుత్వ సేవలు ప్రజలకు ఎలా అందుతున్నాయో తెలుసుకునేందుకు గుంటూరు జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా



**గుంటూరు, పబ్లిక్ టుడే :** వినూత్న రీతిలో రంగంలోకి దిగారు. గుంటూరు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ( జి జి హెచ్ )లో రోగులకు అందుతున్న వైద్య సేవలను పర్యవేక్షించేందుకు ఆమె ఇవాళ ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు. సామాన్యురాలిలా తనిఖీ. ఎలాంటి హంగూ ఆర్భాటం లేకుండా, గుర్తు పట్టకుండా ముఖానికి మాస్క్ ధరించి ఒక సాధారణ బాధితురాలిలా కలెక్టర్ ఆసుపత్రిలోకి వెళ్లారు. ఓపీ కౌంటర్లు, వార్డులను సందర్శించి అక్కడి పరిస్థితిని స్వయంగా పరిశీలించారు. చికిత్స పొందుతున్న బాధితులు, వారి కుటుంబ సభ్యులతో నేరుగా మాట్లాడి ఆసుపత్రిలో అందుతున్న భోజనం, మందులు, ఇతర వసతులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్‌పైనే దురుసు ప్రవర్తన.. తనిఖీ సమయంలో ఒక విస్తుపోయే సంఘటన చోటుచేసుకుంది. వచ్చిన వ్యక్తి జిల్లా కలెక్టర్ అని తెలియని కొందరు ఆసుపత్రి సిబ్బంది ఆమె పట్ల దురుసుగా ప్రవర్తించారు. సామాన్య ప్రజల పట్ల సిబ్బంది ఎంత నిర్లక్ష్యంగా, కఠినంగా వ్యవహరిస్తున్నారో ఈ ఘటనతో కలెక్టర్‌కు ప్రత్యక్షంగా అర్థమైంది. సిబ్బందిపై కలెక్టర్ ఆగ్రహం.. తర్వాత తన అసలు గుర్తింపును వెల్లడించిన కలెక్టర్, రోగుల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్న సిబ్బంది తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలకు సేవలందించాల్సిన బాధ్యత కలిగిన సిబ్బంది ఇలా వ్యవహరించడంపై మండిపడ్డారు. తక్షణమే ఆసుపత్రిలో మార్పులు రావాలని, విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని అధికారులను హెచ్చరించారు.

## రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన

- సీఐ జనార్ధన్



**లేపాక్షి, పబ్లిక్ టుడే:** శ్రీ సత్యసాయి జిల్లా జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు లేపాక్షి పోలీస్ స్టేషన్ పరిధిలోని కొండూరు క్రాస్ రోడ్ వద్ద హిందూపురం రూరల్ సిఐ జనార్దన్, ఎస్ఐ నరేంద్ర మరియు సిబ్బందితో కలిసి వాహనదారులకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, పెద్ద వాహనాలు నడిపే వాహనదారులు సీటుబెల్ట్ వినియోగించాలని, ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించాలి, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, వాహనం నడుపుతున్న సమయంలో మొబైల్ ఫోన్ ఉపయోగించరాదని సిఐ జనార్దన్ వాహనదారులకు వివరించారు. అలాగే ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే ఎదురయ్యే చట్టపరమైన పరిణామాలు, రోడ్డు ప్రమాదాల వల్ల జరిగే ప్రాణ, ఆర్థిక నష్టాల గురించి అవగాహన కల్పించారు. తమ భద్రతతో పాటు ఇతరుల ప్రాణాలను కాపాడుకోవాలంటే ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని సూచించారు. ఈ అవగాహన కార్యక్రమం ద్వారా ప్రజల్లో రోడ్డు భద్రతపై చైతన్యం పెంపొందించడం ముఖ్య ఉద్దేశమని తెలిపారు.

## పాత్రికేయుల ప్రాణ భద్రతే లక్ష్యం

**ఒడిసి, పబ్లిక్ టుడే :** సమాజానికి సమాచారాన్ని అందించే మీడియా మిత్రుల రోడ్డు భద్రత కోసం ఒక అద్భుతమైన కార్యక్రమం. వేదిక: ఓబులదేవరచెరువు (ఒడిసి ) పోలీస్ స్టేషన్ దగ్గర తేదీ: రేపు (సోమవారం) సమయం: ఉదయం 11:00 గంటలకు ముఖ్య అతిథి: విజయ్ కుమార్ ( డి ఎస్ పి, పుట్టపర్తి) కార్యక్రమ విశేషం: దాత కొండబోయిన సతీష్ సౌజన్యంతో ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు ఉచిత హెల్మెట్ల పంపిణీ. ప్రమాదాల బారిన పడకుండా, విధి నిర్వహణలో ప్రతి మీడియా మిత్రుడు క్షేమంగా ఉండాలనే ఉద్దేశంతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి పాత్రికేయులందరూ ఆహ్వానితులే!

## 'అరకు కాఫీ' స్టాల్‌ను ప్రారంభించిన రాష్ట్ర మంత్రి సవిత



**పెనుకొండ, పబ్లిక్ టుడే :** మహిళా సాధికారత, స్థానిక ఉత్పత్తుల ప్రోత్సాహమే ధ్యేయంగా పెనుకొండ మండలం గుట్టూరు వద్ద జాతీయ రహదారి పక్కన ఏర్పాటు చేసిన 'అరకు కాఫీ' స్టాల్‌ను రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత, జౌళి శాఖల మంత్రి సవిత ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రకృతి ఒడిలో పండే అరకు కాఫీకి ప్రపంచవ్యాప్తంగా మంచి గుర్తింపు ఉందని, ఇలాంటి స్టాళ్లను జాతీయ రహదారుల పక్కన ఏర్పాటు చేయడం ద్వారా ప్రయాణికులకు నాణ్యమైన కాఫీ అందుబాటులోకి రావడమే కాకుండా, స్థానికులకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని ఆకాంక్షించారు. ప్రభుత్వ పథకాల ద్వారా స్వయం సహాయక సంఘాలు, స్థానిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడం గర్వకారణమని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి తో పాటు ఇతర ముఖ్య నేతలు, అధికారులు పాల్గొన్నారు. దేవేంద్రప్ప (కురుబ కార్పొరేషన్ చైర్మన్), కేశవయ్య (యాదవ కార్పొరేషన్ డైరెక్టర్), నరసయ్య ( డి ఆర్ డి ఎ పి డి ), స్వాతి (ఎమ్మార్వో), ఈ కార్యక్రమంలో వెలుగు సిబ్బందితో పాటు కూటమి నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ స్టాల్ ద్వారా అరకు కాఫీ రుచిని ప్రయాణికులకు చేరువ చేయడం విశేషమని వారు కొనియాడారు.

## నేడు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక



**బత్తలపల్లి, పబ్లిక్ టుడే :** మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం జరుగునని ఎంపీడీవో నరసింహనాయుడు, తహశీల్దార్ స్వర్ణలత ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం వారు విలేకరులతో మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి మండలంలోని శాఖల అధికారులు హాజరై ప్రజల వద్ద నుంచి వినతి పత్రాలను స్వీకరిస్తారని తెలిపారు. మండలంలోని ప్రజలకు ఏవైనా సమస్యలు ఉంటే వినతి పత్రాల రూపంలో ఇవ్వాలని వాటి పరిష్కార మార్గాన్ని చూపుతామని వారు తెలిపారు.

## పాత్రికేయుల జట్టుపై పోలీసుల జట్టు విజయం



**బత్తలపల్లి, పబ్లిక్ టుడే :** విధి నిర్వహణలో నిరంతరం ఒత్తులడులతో సతమవుతూ జీవితాన్ని గడుపుతున్న నేటి ప్రపంచం క్రీడలతో మానసిక ఉల్లాసాన్ని పొందవచ్చునని బత్తలపల్లి ఎస్సై సోమశేఖర్ తెలిపారు. ఆదివారం స్థానిక ఆర్డిటి క్రీడా మైదానంలో పోలీసులు, పాత్రికేయుల మధ్య జరిగిన స్నేహపూర్వక క్రికెట్ మ్యాచ్‌ను నిర్వహించారు. తొలుత పాత్రికేయుల జట్టు కెప్టెన్ మంజుల రాధాకృష్ణ, పోలీసుల జట్టు కెప్టెన్ సుదర్శన్ నాయుడు టాస్ ఎగరవేయగా, టాస్ గెలిచిన పోలీసుల జట్టు తొలుత బ్యాటింగ్ ను ఎంచుకోంది. పోలీసు జట్టు నిర్ణీత 12 ఓవర్లలో పది వికెట్ల నష్టానికి 87 పరుగులు చేయగా, అనంతరం 88 పరుగుల లక్ష్యంగా బరిలోకి దిగిన పాత్రికేయుల జట్టు నిర్ణీత 12 ఓవర్లలో 8 వికెట్లను కోల్పోయి కేవలం 57 పరుగులు మాత్రమే చేసి 31 పరుగుల తేడాతో పాత్రికేయుల జుట్టు ఓటమిపాలయ్యింది. ఈ సందర్భంగా ఎస్ఐ సోమశేఖర్ మాట్లాడుతూ వృత్తిపరమైన ఒత్తిడిని దూరం చేసుకోవడానికి క్రీడలు అద్భుతమైన మార్గమని తెలిపారు. క్రీడల వల్ల ఆరోగ్యం మెరుగుపడడమే కాకుండా క్రీడా స్ఫూర్తి పెరగడంతోపాటు మానసికమైన ఆందోళనలకు దూరమై ప్రశాంతతను, ఉల్లాసాన్ని ఇస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే జిల్లా సహాయ కార్యదర్శి మదనాపు రామాంజనేయులు, డివిజన్ ప్రధాన కార్యదర్శి జాంపుల ఆజయ్, డివిజన్ కమిటీ సభ్యులు సాకే శ్రీనివాసులు, కప్పల హరికృష్ణ, మదనాపు రాజశేఖర్, జాప్ నాయకులు మదనాపు కృపాకర్, మండల పాత్రికేయులు, ఏ ఎస్ ఐ వెంకటేశులు, అనిల్, రామాంజనేయులు నారాయణస్వామి తదితర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## అలరించిన కోలాటం గజ్జ పూజ



**నార్పల, పబ్లిక్‌టుడే:** నార్పల లోని సీతారాముల కోలాటం గజ్జ పూజ ప్రేక్షకులను అలరింపజేసింది. మండల కేంద్రమైన నార్పల లోని అంబేద్కర్ నగర్లో కుక్కల బావి దగ్గర ఏర్పాటు చేసినకోలాటం గజ్జ పూజ ప్రేక్షకులను చేసి ఆనందంలో ముంచెత్తింది. శనివారంఉదయమే కలశ పూజ నిర్వహించి గజ పూజ చేశారు. కోలాటం గురువు సాకే కాటమయ్య ఆధ్వర్యంలో బుగ్గ శ్రీలక్ష్మి కంబగిరి స్వామి సౌండ్ సిస్టం వారు మైక్ లౌడ్ స్పీకర్లతో పంచరంగుల ఫోక్సింగులతో ఆటోమేటిక్ బల్బులతో కళ్ళు మిరపెట్లు గొలుపే డిస్కో ఫోక్సింగులతో కోలాటం సాగింది.కోలాటం లో ఉన్న మహిళలు ఒకే రంగు దుస్తులు ధరించి అందమైన అడుగులతో గుండెలదిరే వాయిద్యములతో ముత్యముల వంటి పాటలతో అడుగడు నా కడుపుబ్బా నవ్వించే కవ్వించే చక్కని జానపద గేయాలతో సినిమా ఆట పాటలతో అలరింపజేశారు రామాయణం భాగవతము బ్రహ్మంగారి పాటలతో ఆలోచింపజేశారు. తెల్లవారుజామున జరిగిన శిరీష ఆటపాటలతో సయ్యాటలాడారు. మైమరిపింప చేశారు.వివిధ బంధువులతో కోలాటం కుటుంబాలు విందు భోజనాలతో పసందు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి గవ్వల రమాదేవి కోలాటం టీం మేనేజర్లు చైతన్య సుకన్య రామకృష్ణ గోవిందమ్మ రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ

- ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పర్యటన
- ముఖ్య అతిథులుగా హాజరుకానున్న మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి
- జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్, ఆర్డీఓ సువర్ణ, ఇతర రెవిన్యూ అధికారులు





**కొత్త చెరువు/బుక్కపట్నం, పబ్లిక్ టుడే :** పుట్టపర్తి నియోజకవర్గంలోని కొత్తచెరువు, బుక్కపట్నం మండలాల్లోనీ రైతులకు స్థానిక రెవెన్యూ అధికారుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రెవిన్యూ సదస్సులో ప్రభుత్వ రాజముద్ర కలిగిన నూతన పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి హాజరవుతారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, ఆర్డిఓ సువర్ణ స్థానిక తహసిల్దార్లు, రెవిన్యూ అధికారులు, రైతులు హాజరవుతారు. కొత్తచెరువు మండలం మైల సముద్రం గ్రామంలో మధ్యాహ్నం 2 గంటలకు స్థానిక రెవెన్యూ అధికారుల ఏర్పాటుచేసిన పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ చేతుల మీదుగా పంపిణీ చేస్తారు. అదేవిధంగా బుక్కపట్నం మండలంలో మధ్యాహ్నం 3:30 గంటలకు రెవెన్యూ అధికారులు ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సులో రైతులకు ప్రభుత్వ రాజముద్ర కలిగిన పట్టాదారు పాస్ పుస్తకాలను స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేస్తారు. గత ఎన్నికలకు ముందు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే వైసీపీ అధినేత జగన్ ఫోటోలు తొలగించి ప్రభుత్వ రాజముద్ర కలిగిన పట్టాదారు పాసు పుస్తకాలను రైతులకు అందిస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం రైతులకు నూతన పాస్ పుస్తకాలు మంజూరుకు చర్యలు చేపట్టింది. అందులో భాగంగానే పుట్టపర్తి నియోజకవర్గంలోని కొత్తచెరువు బుక్కపట్నం మండలాల్లోని రైతులకు స్థానిక నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ తోపాటు కూటమి పార్టీల ప్రజాప్రతినిధులు అధికారులు కలిసి ఈ కార్యక్రమాన్ని చేపట్టనున్నారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కొత్తచెరువు, బుక్కపట్నం, మండలాల పర్యటన సందర్భంగా కూటమి పార్టీల ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, స్థానిక మీడియా ప్రతినిధులు, కూటమి పార్టీలైన టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు హాజరుకావాలని కోరుతున్నాము.

### రాయలసీమ లిఫ్ట్ పూర్తి కోసం


# భవిష్యత్తు కార్యచరణ సమావేశం

- హాజరైన గుంతకల్లు మాజీ ఎమ్మెల్యే వై వెంకట్రాంరెడ్డి





**గుంతకల్లు, పబ్లిక్ టుడే :** ఉమ్మడి రాయలసీమ జిల్లా కోఆర్డినేటర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అధ్యక్షతన, కడపలోని మేడ కన్వెన్షన్ హాల్‌లో “రాయలసీమ లిఫ్ట్ పూర్తి కోసం -- భవిష్యత్తు కార్యచరణ” పేరిట నిర్వహించిన కీలక సమావేశం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని కడప జిల్లా అధ్యక్షులు రవీంద్రనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి వైయస్సార్సీపీ అనంతపురం జిల్లా గుంతకల్ నియోజకవర్గ సమన్వయకర్త మాజీ ఎమ్మెల్యే వై వెంకట్రాంరెడ్డి హాజరై రాయలసీమ అభివృద్ధి కోసం పార్టీ చేపట్టబోయే పోరాట కార్యక్రమాలపై తమ అభిప్రాయాలను వెల్లడించారు. రాయలసీమ లిఫ్ట్ ప్రాజెక్ట్ పూర్తిచేయడం ప్రాంత రైతుల జీవనాధారానికి అత్యంత కీలకమని ఆయన స్పష్టం చేశారు. రాయలసీమ లిఫ్ట్ ప్రాజెక్ట్ త్వరితగతిన పూర్తి చేయాలని ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలని తీర్మానం, రాయలసీమలో సాగునీటి సమస్యలపై ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయం, జిల్లా వారీగా ఉద్యమ కార్యాచరణ ప్రణాళిక రూపొందించి, గ్రామ స్థాయిలో సమావేశాలు ఏర్పాటు చేయాలని సూచన చేశారు. అవసరమైతే పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాలకు సిద్ధంగా ఉండాలని పార్టీ నాయకత్వం పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కడప, నెల్లూరు, చిత్తూరు, తిరుపతి, కర్నూలు, నంద్యాల, ప్రకాశం, అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాలకు చెందిన పార్టీ జిల్లా అధ్యక్షులు, శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, మాజీ ఎంపీలు, మాజీ ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌చార్జులు, రాష్ట్ర కమిటీ సభ్యులు మరియు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు. రాయలసీమ హక్కుల సాధన కోసం పార్టీ కట్టుబడి ఉందని, రాబోయే రోజుల్లో ప్రజలతో కలిసి ఉద్యమాన్ని మరింత బలోపేతం చేస్తామని నేతలు పేర్కొన్నారు.



# అంగన్వాడీలకు న్యాయం చేసింది చేసేది చంద్రబాబే

**- తొందరపడి ఎలాంటి నిర్ణయాలు తీసుకోవద్దు**
**- అంగన్వాడీలకు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచన**
**- మీ డిమాండ్ల పై అసెంబ్లీలో కూడా ప్రస్తావించానన్న ఎమ్మెల్యే**
**- పాతపాళ్యం గ్రామంలో అంగన్వాడీలకు హామీ, రోడ్ల పరిశీలన**





**కనగానపల్లి, పబ్లిక్ టుడే :** అంగన్వాడీలకు మొదటి నుంచి న్యాయం చేసింది.. చేసేది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాత్రమేనని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. కనగానపల్లి మండలం నెమళివరం, పాతపాళ్యం గ్రామాల్లో ఆమె ఆదివారం పర్యటించారు.

పలువురు నేతల ఇంట జరిగిన శుభకార్యాలలో ఆమె పాల్గొన్నారు. అనంతరం నిర్మాణంలో ఉన్న సీసీ రోడ్లను పరిశీలించారు. అలాగే ఇంకా నిర్మించాల్సిన రోడ్డు మార్గాల గురించి గ్రామస్థులు, టీడీపీ నాయకులతో చర్చించారు. అనంతరం అంగన్వాడీల సమస్యల గురించి స్థానిక నాయకులతో కలసి ఎమ్మెల్యే పరిటాల సునీత ప్రత్యేకంగా ప్రస్తావించారు. అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్ల సమస్యలపై కూటమి ప్రభుత్వం సానుకూలంగా ఉందన్నారు. వారు ఇప్పటికే తన దృష్టికి అనేక సమస్యలు తీసుకొచ్చారని.. వాటిని అసెంబ్లీలో సైతం ప్రస్తుతం జరుగుతున్న బడ్జెట్ సమావేశాల్లో చర్చించినట్టు చెప్పారు. అంగన్వాడీ చరిత్రలో లేని విధంగా రెండు సార్లు వేతనాలు పెంచిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకే దక్కుతుందన్నారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ కేంద్రాల్లో తాగునీటి సౌకర్యాలు, మరుగుదొడ్ల నిర్మాణానికి రూ.86.68 లక్షలు విడుదల చేసి, ఒక్కో కేంద్రానికి ప్రత్యేకంగా నిధులు కేటాయించిందన్నారు. అంగన్వాడీలకు ప్రతి నెల ఒకటో తేదీననే వేతనాలు అందేలా చర్యలు తీసుకుందన్నారు. 58,204 మంది అంగన్వాడీ వర్కర్లు, సూపర్‌వైజర్లు, బ్లాక్ కోఆర్డినేటర్లకు రూ.75 కోట్ల వ్యయంతో 5జి స్మార్ట్‌ఫోన్లు అందించిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 5వేల మినీ అంగన్వాడీ కేంద్రాలను పూర్తి స్థాయి అంగన్వాడీ కేంద్రాలుగా అప్‌గ్రేడ్ చేస్తోందన్నారు. అంగన్వాడీలు ప్రతిపాదించిన డిమాండ్లలో 9 డిమాండ్లను ఇప్పటికే కూటమి ప్రభుత్వం పరిష్కరించిందని గుర్తు చేశారు. వేతనాల పెంపు అంశాన్ని కూడా వీలైనంత వరకు అమలు చేసే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి కూడా దృష్టిలో ఉంచుకుని వారి ఆందోళనలు విరమించాలని కోరారు. ప్రభుత్వం ఎప్పటికీ మీ పక్షాన ఉందన్న విషయాన్ని మర్చిపోవద్దని ఎమ్మెల్యే సునీత సూచించారు.

# గోరంట్లలో 80 కుటుంబాలు టీడీపీలోకి చేరిక

**- జగన్ హయంలో ప్రజలకు ఒరిగింది ఏమి లేదు**
**- జనాలకు డబ్బులు ఇస్తే ఓట్లు వేస్తారు అనుకున్నాడు**
**- 11 సీట్లకే వైసీపీని పరిమితం చేసారు ప్రజలు**



**గోరంట్ల, పబ్లిక్ టుడే :** వైసీపీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. గోరంట్ల మండలంలో వైసీపీకి చెందిన 80 కుటుంబాలు రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత, జౌళి శాఖామంత్రి ఎస్. సవిత ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరాయి. ఈ కార్యక్రమంలో నార్సింపల్లి పంచాయతీ ఎర్రపల్లి వైసీపీ నాయకుడు పద్మనాభం రెడ్డి, ఎంపీటీసీ తిప్పమ్మతో పాటు మరికొంత మంది ప్రముఖులు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీ కండువా కప్పి వారిని మంత్రి సవితమ్మ పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వైసీపీ ప్రభుత్వ కాలంలో గోరంట్ల ప్రాంతంలో అభివృద్ధి పూర్తిగా స్తంభించిపోయిందని విమర్శించారు. రైతులకు, మహిళలకు, యువతకు సరైన ప్రోత్సాహం లేకపోయిందని పేర్కొన్నారు. గత ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని నిర్లక్ష్యం చేసిందని, వ్యవసాయ రంగంలో అభివృద్ధి సూన్యమని అన్నారు. జగన్ హయం లో ప్రజలకు ఒరిగింది ఏమి లేదని, జనాలకు డబ్బులు ఇస్తే ఓట్లు వేస్తారు అనుకున్నాడు. 11 సీట్లకే వైసీపీని పరిమితం చేసారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని రంగాల్లో అభివృద్ధి వేగవంతమైందని, నియోజకవర్గంలో గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతులు మెరుగు పడుతున్నాయని పార్టీ లోకి చేరిన వారు తెలిపారు. అభివృద్ధి చేస్తున్న కూటమి ప్రభుత్వానికి మంత్రి సవితమ్మకు అండగా నిలుస్తామని కొత్తగా చేరిన కుటుంబాలు పేర్కొన్నారు. ప్రజల ఆశీస్సులతో పెనుకొండ నియోజకవర్గం, గోరంట్లను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని మంత్రి సవితమ్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో గోరంట్ల మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరం




**అమరాపురం, పబ్లిక్ టుడే:** అమరాపురం మండల కేంద్రంలోని స్థానిక గుండె గౌడ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరం నిర్వహించినట్లు డాక్టర్ గుండె గౌడ తెలిపారు. ఉచిత క్యాన్సర్ వైద్యం కిమ్స్ సవేరా హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరాన్ని నిర్వహించినట్లు డాక్టర్ గుండే గౌడ, డాక్టర్ ప్రభాకర్ రెడ్డి, మధు మాధవరెడ్డి ప్రకటనలో తెలిపారు. వారు మాట్లాడుతూ మహిళలకు, 12 సంవత్సరాల నుంచి 20 సంవత్సరాల లోపు బాలికలకు మరియు మహిళలకు కూడా శిబిరాలను శిబిరాలను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. సందర్భంగా ఆదివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు గుండె గౌడ ఆస్పటల్‌లో ఈ ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు మండలంలో ఉన్న మహిళలు, పురుషులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నారనీ డాక్టర్ గుండె గౌడ తెలిపారు. ఈ శిబిరం నందు 30 మంది పురుషులు 20 మంది ఉచితంగా మామోగ్రఫి, బి ఎండి, హెచ్ ,పి,వి, స్క్రీనింగ్,(పాప స్మియర్) హెచ్ పి వి టీకా,(తల్లికి, బిడ్డకి) అతి తక్కువ మంది మండలంలో ఉన్న మహిళలు, పురుషులు పాల్గొన్నారు. మొబైల్ యూనిట్లో (బస్సు) నందు పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రభాకర్ రెడ్డి, మధు మాధవరెడ్డి,డాక్టర్ గుండె గౌడ, ఆస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సిద్ధేశ్వర స్వామికి విశేష పూజలు



**అమరాపురం, పబ్లిక్ టుడే:** మండలం పరిధిలోని హేమావతి హేమావతి గ్రామంలో వెలసిన శైవ క్షేత్రమైన నడంబులు పరిపాలించిన, సిద్దేశ్వర స్వామికి ఉదయకాలమే సుప్రభాత సేన తదితర అభిషేకములు నిర్వహించినట్లు ఆలయ కమిటీ చైర్మన్ కరేగౌడ్ తెలిపారు. దయ కాలమే వివిధ రకాల అభిషేకంలో నిర్వహించినట్లు ఆలయ ప్రధాన అర్చకులు తెలిపారు, రుద్రాభిషేకం, తైలాభిషేకం, పంచ అమృత అభిషేకం, సిద్దేశ్వర స్వామిని ప్రత్యేకంగా పూలతో అలంకరించి, వెండి కవచమును ధరించి, ప్రత్యేక పూజలను నిర్వహించారు. వచ్చిన భక్తాదులకు మహా మంగళహారతి తీర్థ ప్రసాదాన్ని వినియోగించారు. వచ్చిన భక్తులకు సిద్ధేశ్వర స్వామి అన్న దాసోహంలో అన్నదానాన్ని నిర్వహించారు. సిద్దేశ్వర స్వామి ఆలయంలో శివ నామస్మరణంతో మారం ఆనవాయితీ అని ఆలయ ప్రధాన అర్చకులు, సిద్ధ లింగేశ్వర స్వామి, రవి శంకర్ స్వామి, శివకుమార్ స్వామి, ప్రదీప్, గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన గృహప్రవేశంకు హాజరైన వైసీపీ యువనేత సిబి.మంజునాథ్ రెడ్డి



**గుంతకల్లు, పబ్లిక్ టుడే:** గుంతకల్లు నియోజకవర్గం గుత్తి మండలం వైఎస్సార్సీపీ నాయకులు అప్పి రెడ్డి రాజశేఖర్ రెడ్డి ఆహ్వానం మేరకు గుత్తి మండలం తురకపల్లి గ్రామంలో వారి నూతన గృహప్రవేశంకు వైఎస్సార్సీపీ యువ నేత సీబీ మంజునాథ్ రెడ్డి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో గుత్తి పట్టణ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు రఘునాథ్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, హనుమంత్ రెడ్డి, లక్ష్మిరెడ్డి, శివప్రసాద్, లక్ష్మన్న పాల్గొన్నారు.

## గుడిబండను కరువు మండలంగా ప్రకటించడంపై హర్షం

**- ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన టీడీపీ నాయకులు**

**గుడిబండ, పబ్లిక్‌టుడే:** గుడిబండ మండలాన్ని రాష్ట్ర ప్రభుత్వం కరువు మండలంగా ప్రకటించడం పట్ల గుడిబండ మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. గుడిబండ మండలాన్ని కరువు మండలంగా ప్రకటించడానికి కృషిచేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువనేత ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ బాబు.మడకశిర శాసనసభ్యులు, జిల్లా టిడిపి అధ్యక్షుడు ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్యే తిప్పేస్వామి లకు ఈ సందర్భంగా వరకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గుడిబండ మండలాన్ని కరువు మండలంగా ప్రకటించడంతో ప్రభుత్వం నుండిగుడిబండ మండలంలోని రైతులకు ప్రజలకు ప్రభుత్వం నుండి అదనంగా సహాయ సహకారాలు అందేందుకు ఆస్కారం ఉంటుందని వారు తెలిపారు. దీంతోపాటు ఉపాధి హామీ పథకంలో 50 రోజుల పని దినాలను పెంచడం పట్ల ఆరు సంతోషం వ్యక్తం చేశారు దీంతోపాటు కూలీలకు సకాలంలో బిల్లులు చెల్లించేందుకు ఆస్కారం ఉంటుందని, మండలంలోని ఉపాధి కూలీలు ఈ అవకాశం సద్విని చేసుకోవాలనివారు కోరారు. అలాగే మండలంలో పంటలు సాగు చేసి నష్టపోయిన రైతులకు. ప్రకృతిరీత్య ఏవైనా ప్రమాదాలు. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ప్రభుత్వం నుండి ప్రత్యేకంగా సహాయం సహకారాలు అందేందుకు చాలా అవకాశం ఉంటుందని వారు తెలిపారు. ఈ సమావేశంలో మండల సింగిల్ విండో ప్రెసిడెంట్ మదనకుంటప్ప, టిడిపి కన్వీనర్ లక్ష్మీ నరసప్ప, టిడిపి జిల్లా ఎస్సీ సెల్ కన్వీనర్ మంజునాథ్, టిడిపి మండల కార్యదర్శి శ్రీనాథ్ మూర్తి, లాయర్ శివకుమార్, జిల్లా వీర శైవ సంఘం అధ్యక్షులు దుర్గేష్ గౌడ్, ఎంపిటిసి జి.సి.శశిధర్, క్లస్టర్ ఇంచార్జ్ చిత్ర శేఖర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు పనులను పరిశీలించిన మంత్రి సవిత



**గోరంట్ల, పబ్లిక్ టుడే :** శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం, గోరంట్ల మండలం వడిగేపల్లి పంచాయతీలో జరుగుతున్న అభివృద్ధి పనులను రాష్ట్ర మంత్రి సవిత ఈరోజు పరిశీలించారు. జాతీయ రహదారి నుండి గొల్లపల్లి గ్రామానికి 1 కోటి రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న బీటీ రోడ్డు పనులను ఆమె స్వయంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రోడ్డు పనుల్లో ఎక్కడా నాణ్యత తగ్గకూడదని అధికారులను ఆదేశించారు. పనులను వేగంగా పూర్తి చేసి గ్రామ ప్రజలకు రవాణా సౌకర్యం కల్పించాలని సూచించారు. ప్రతి గ్రామానికి మెరుగైన రోడ్లు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కూటమి నాయకులు, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.



### అంగన్వాడీల డిమాండ్లను

# కూటమి ప్రభుత్వం పరిశీలిస్తోంది

**- 2 సార్లు వేతనాలు పెంచింది తెలుగుదేశం ప్రభుత్వమే**
**- అంగన్వాడీలకు అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచన**
**- జగన్ రెడ్డి చేసిన ఆర్థిక విధ్వంసం నుంచి రాష్ట్రం కోలుకుంటోంది**
**- అంగన్వాడీలంతా అర్థం చేసుకోవాలన్న ఎమ్మెల్యే దగ్గుపాటి**



**అనంతపురం, పబ్లిక్ టుడే :** అంగన్వాడీలు గత కొన్ని రోజులుగా ఎదుర్కొంటున్న ఇబ్బందుల్ని, వారి న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిశీలిస్తోందని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీలు తమ సమస్యలపై దీక్షలు చేస్తున్న నేపథ్యంలో ఆయన స్పందించారు. ప్రభుత్వం ఈ 20 నెలల కాలంలో అంగన్వాడీలకు చేసిన మంచిని ప్రతి ఒక్కరూ గుర్తించాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 5,000 మినీ అంగన్వాడీ కేంద్రాలను పూర్తి స్థాయి అంగన్వాడీ కేంద్రాలుగా అప్‌గ్రేడ్ చేస్తోందన్నారు. ఇందులో భాగంగా మినీ అంగన్వాడీ కార్యకర్తలకు టీచర్‌గా పదోన్నతి కల్పించి, పూర్తి స్థాయి వేతనాలు అందించనుందన్నారు. అలాగే కొత్తగా 5,000 మంది అంగన్వాడీ సహాయకులను నియమించనుందన్నారు. ఏళ్ల తరబడి అంగన్వాడీలు ఎదురుచూసిన గ్రాట్యుటీ కోసం బడ్జెట్‌లోనే రూ.20 కోట్లు కేటాయించి, అధికారంలోకి వచ్చిన 9 నెలల్లోనే అంగన్వాడీలకు అండగా నిలిచిందన్నారు. అంగన్వాడీ కేంద్రాల హాజరు 70 శాతం నుంచి 96 శాతానికి పెరగడం కూటమి పాలనకు వచ్చిన ప్రత్యక్ష ఫలితమే అన్నారు. 58,204 మంది అంగన్వాడీ వర్కర్లు, సూపర్‌వైజర్లు, బ్లాక్ కోఆర్డినేటర్లకు రూ.75 కోట్ల వ్యయంతో 5జీ స్మార్ట్‌ఫోన్లు అందించిందన్నారు. ఈ స్మార్ట్‌ఫోన్ల ద్వారా గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు మరింత వేగంగా, సమర్థవంతంగా సేవలు అందుతున్నాయని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. అంగన్వాడీలకు ప్రతి నెల ఒకటో తేదీననే వేతనాలు అందేలా చర్యలు తీసుకుని, జీతాల ఆలస్యానికి శాశ్వతంగా కూటమి ప్రభుత్వం చెక్ పెట్టిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ కేంద్రాల్లో తాగునీటి సౌకర్యాలు, మరుగుదొడ్ల నిర్మాణానికి రూ.86.68 లక్షలు విడుదల చేసి, ఒక్కో కేంద్రానికి ప్రత్యేకంగా నిధులు కేటాయించిందన్నారు. ప్రభుత్వం ఇంత మంచి చేసినప్పుడు మీ వేతనాలు, ఇతర వాటి విషయంలో ఎందుకు ఆలోచించదన్నారు. ఇటీవల ముఖ్యమంత్రి దృష్టికి మీ డిమాండ్లు తీసుకెళ్లామని.. మీకు న్యాయం చేసేందుకు ఆయన కూడా సానుకూలంగా ఉన్నారన్నారు. గత ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక రంగాన్ని దివాళ తీసి వెళ్లిందన్నారు. వారు చేసిన అప్పులకు రాష్ట్రానికి వస్తున్న ఆదాయంతో పాటు ఇంకా అప్పులు తెచ్చి వడ్డీలు కట్టాల్సిన పరిస్థితి నేడు రాష్ట్రంలో ఉందన్నారు. ఇలాంటి పరిస్థితుల్ని అధిగమించి.. ఉద్యోగులకు క్రమం తప్పకుండా వేతనాలు చెల్లిస్తోందన్నారు. ఇలాంటి సమయంలో అంగన్వాడీల డిమాండ్లను కూడా ప్రభుత్వం ప్రాధాన్యతగా తీసుకుంటోందని.. ఎమ్మెల్యే దగ్గుపాటి స్పష్టం చేశారు.

# కదిరి నారసింహుని కల్యాణోత్సవం

**- ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు సమర్పించిన మంత్రి సవిత**





**కదిరి, పబ్లిక్ టుడే :** శ్రీ సత్యసాయి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం కదిరి శ్రీమత్ ఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా సాగుతున్నాయి. శనివారం జరిగిన స్వామివారి కల్యాణ మహోత్సవంలో రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత, జౌళి శాఖల మంత్రి సవిత పాల్గొని, ప్రభుత్వం తరపున స్వామివారికి పట్టువస్త్రాలను సమర్పించారు. కల్యాణోత్సవంలో ప్రముఖులు: కదిరి నియోజకవర్గ శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ తన కుటుంబ సమేతంగా స్వామివారి కల్యాణంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఘన స్వాగతం: బ్రహ్మోత్సవాల్లో పాల్గొనేందుకు వచ్చిన మంత్రి సవిత, ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్, జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్, జిల్లా అధ్యక్షులు ఎం.ఎస్. రాజు, అనంతపురం జిల్లా అధ్యక్షులు పూల నాగరాజు, ఎమ్మెల్యే పరిటాల సునీత కి ఆలయ అధికారులు ఘన స్వాగతం పలికారు. ఉత్సవాల విశిష్టత: ఈ నెల 27 న అంకురార్పణతో ప్రారంభమైన ఈ బ్రహ్మోత్సవాలు 15 రోజుల పాటు వైభవంగా సాగనున్నాయి. ఇలపై వెలసిన మహావిష్ణువు రూపమైన ఖాద్రీ నారసింహుని దర్శించుకుని భక్తులు పునీతులయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, భక్తులు పాల్గొన్నారు.



# కోర్టు సముదాయాలు ఆసుపత్రుల్లా పనిచేయాలి





**తిరుపతి, పబ్లిక్ టుడే :** న్యాయ సేవల కోసం కోర్టు తలుపులు తట్టే వేలాది మందికి న్యాయం లభిస్తుందన్న విశ్వాసం కల్పించాల్సిన భాద్యత న్యాయమూర్తులందరి పై ఉందని. భారత సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ పేర్కొన్నారు. ఆదివారం తిరుపతి రూరల్ మండలం దామినేడు వద్ద భారత సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, భారత సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ జె.కె.మహేశ్వరి, జస్టిస్ పి.ఎస్.నరసింహ, జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా, జస్టిస్ ఎస్.వి.ఎన్. భట్టి, జస్టిస్ జాయ్ మాల్య బాగ్చీ లతో కలసి 16 కోర్టు భవనాల నూతన కోర్టు సముదాయ భూమి పూజ మరియు శిలాఫలకాన్ని ఆవిష్కరణ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్, ఆంధ్రప్రదేశ్ ఉన్నత న్యాయస్థానం న్యాయమూర్తి మరియు జిల్లా పరిపాలనా న్యాయమూర్తి జస్టిస్ నినాల జయసూర్య, ఆంధ్రప్రదేశ్ ఉన్నత న్యాయస్థానం న్యాయమూర్తి జస్టిస్ డొనాది రమేష్, ఆంధ్రప్రదేశ్ ఉన్నత న్యాయస్థానం న్యాయమూర్తి జస్టిస్ మహేశ్వరరావు కుంచం, ఆంధ్రప్రదేశ్ ఉన్నత న్యాయస్థానం న్యాయమూర్తి జస్టిస్ టి.సి.డి. శేఖర్, డిఐజీ షిమోజి బాయ్, చిత్తూరు జిల్లా ఉమ్మడి డిస్ట్రిక్ట్ ప్రిన్సిపల్ జడ్జి అరుణ సారిక, అడిషనల్ జిల్లా జడ్జి గురునాధం, తిరుపతి బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ జి .గజేంద్ర, తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్, జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు, ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘువాన్షి, అడిషనల్ ఎస్పీ రవి మనోహరాచారి, తిరుపతి ఆర్డీవో రామ్మోహన్ ,బార్ అసోసియేషన్ సభ్యులు, న్యాయాధికారులు, న్యాయవాదులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భారత సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ కోర్టు సముదాయాలు ఆసుపత్రుల్లా పనిచేయాలని నేను ఎప్పటి నుంచో చెబుతున్నాని, ఆసుపత్రికి వెళ్లిన రోగికి మొదట ప్రాథమిక చికిత్స అందించినట్లే, కోర్టుకు వచ్చే ప్రతి వ్యక్తికి కూడా భద్రత మరియు న్యాయం లభిస్తుందనే నమ్మకం కలగాలన్నారు. ఈ బాధ్యత బార్ మరియు బెంచ్ రెండింటి పై సమానంగా ఉంటుందన్నారు. ఈ కొత్త న్యాయస్థాన సముదాయం కూడా "న్యాయ దేవాలయం"గా మారాలని నేను కోరుకుంటున్నానని, ఇక్కడికి వచ్చే ప్రతి వ్యక్తి న్యాయం పొందిన ఆనందంతో వెళ్లాలన్నారు. తిరుపతి బార్ కు ఉన్న మేధస్సు, చారిత్రాత్మక వారసత్వం, మేధో సంపత్తి తో మరింత వికసించాలని ఆకాంక్షించారు. న్యాయ వ్యవస్థలో బార్ అసోసియేషన్ ఒక అవిభాజ్య భాగమని, న్యాయం అందించడం కేవలం బెంచ్ బాధ్యత మాత్రమే అనే భావన ఒక అపోహన్నారు. ముఖ్యంగా గర్వించదగిన సంప్రదాయం కలిగిన తిరుపతి బార్ అసోసియేషన్ వారికి ప్రత్యేకంగా చెబుతున్నానన్నారు. జస్టిస్ ఎ.కె. మహేశ్వరి న్యాయ మౌలిక సదుపాయాల ప్రాముఖ్యత, విలువ మరియు అవసరాన్ని వివరించారన్నారు. కోర్టు భవన నిర్మాణం పూర్తయ్యాక కేవలం రాళ్లు, గోడలు లేదా భవనం మాత్రమే ముఖ్యమైనవి కావని, నా దృష్టిలో, భవనం నిర్మాణం పూర్తై, ఆధునిక మౌలిక సదుపాయాలు, సాంకేతిక పరికరాలు ఏర్పడి, బార్ సభ్యులు, న్యాయవ్యవస్థ, సిబ్బంది అందరూ సాంకేతికతో సిద్ధంగా ఉన్నప్పుడు సవాళ్ళు ప్రారంభం అవుతాయన్నారు. ఆంధ్రప్రదేశ్ హై కోర్టు ప్రధాన న్యాయమూర్తి ధీరజ్ సింగ్ ఠాకూర్ మాట్లాడుతూ పరిస్థితులు అత్యంత క్లిష్టంగా ఉన్న సమయంలో కూడా జస్టిస్ మిశ్రా, జస్టిస్ మహేశ్వరి లు ప్రధాన న్యాయమూర్తులుగా బాధ్యతలు నిర్వహించారు. "పరిస్థితులు కఠినంగా మారినప్పుడు ధైర్యవంతులు ముందుకు వస్తారు" అనే సామెతను వారు నిజం చేశారన్నారు. విభజన అనంతరం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ మౌలిక సదుపాయాల అభివృద్ధికి బలమైన పునాది వేయడం వారి ప్రధాన బాధ్యతగా ఉండగా, వారు ఆ బాధ్యతను నిబద్ధతతో నిర్వర్తించారన్నారు. సుప్రీంకోర్టు ఢిల్లీలో ఉన్నప్పటికీ, దేశవ్యాప్తంగా న్యాయ మౌలిక సదుపాయాల అభివృద్ధిపై చూపుతున్న శ్రద్ధ స్పష్టంగా కనిపిస్తోందని, దేశవ్యాప్తంగా కోర్టుల సమర్థవంతమైన నిర్వహణకు అవసరమైన మౌలిక సదుపాయాలపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తున్నారన్నారు. . అదనపు జిల్లా న్యాయమూర్తి శ్రీ గురునాథ్ గారు తెలిపినట్లుగా, పాత కోర్టు భవనానికి వెళ్లే మార్గం కూడా ఇరుకుగా ఉండి పనితీరును ప్రభావితం చేస్తోందన్నారు. హైకోర్టు మరియు నివాసాల్లో మేము సౌకర్యంగా ఉండగా, జిల్లా న్యాయవ్యవస్థ క్లిష్ట పరిస్థితుల్లో పనిచేస్తుండటం చూసి వెంటనే ఒక ప్రణాళిక రూపొందించామని, దీనివల్ల న్యాయమూర్తులు, న్యాయవాదులు, వాదిదారులు అందరికీ సౌకర్యం పెరిగి పనితీరు మెరుగుపడిందన్నారు. మంచి మౌలిక సదుపాయాలు ఉంటే పనితీరు కూడా పెరుగుతుందన్నారు. జస్టిస్ జె.కె.మహేశ్వరిలి మాట్లాడుతూ తిరుమల కొండ కేవలం ఆధ్యాత్మికతకే కాదు, ధర్మానికి ప్రతీకని, న్యాయ సంప్రదాయంలో కోర్టును "న్యాయ దేవాలయం"గా పేర్కొంటామని, తిరుపతిలో దేవాలయం మరియు న్యాయస్థానం మధ్య ఉన్న భావన మరింత దగ్గరగా అనిపిస్తుందని, రెండింటి పునాది సత్యాన్వేషణ మరియు సమాజంలో సమతుల్యతను పునరుద్ధరించడమేనన్నారు. కోర్టు గొప్పదనం దాని నిర్మాణంలో కాదని, దాని లోపల జరిగే న్యాయ ప్రక్రియ నిష్పక్షపాత తీర్పులలో ఉంటుందన్నారుతిరుపతికి సమీపంలో సుమారు 14.49 ఎకరాల విస్తీర్ణంలో జిల్లా కోర్టు నూతన న్యాయ సముదాయం నిర్మితమవుతోందని, మొత్తం 2,40,904 చదరపు అడుగుల నిర్మాణంలో కేవలం 9% మాత్రమే భవన నిర్మాణానికి ఉపయోగించబడగా, 57% భవిష్యత్ విస్తరణకు కేటాయించబడిందని, 16.6% పార్కింగ్ సదుపాయాల కోసం కేటాయించబడిందని, ఈ నిర్మాణ శైలి తిరుపతి గోపురం స్ఫూర్తితో రూపొందించబడిందని, న్యాయ శాఖ మరియు సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం 16 కోర్టు హాళ్లు, మెడికల్ రూమ్, వంటి సౌకర్యాలు, భవనం గ్రౌండ్ ఫ్లోర్ మరియు ఐదు అంతస్తులతో నిర్మించబడనుందని, దేశంలో మొదటిసారిగా కోర్టు సముదాయంలో ఎస్కలేటర్లు ఏర్పాటు చేయడం ద్వారా ప్రజల రాకపోకలను సులభతరం చేశారని, కేంద్ర ప్రాంగణం చుట్టూ కోర్టు హాళ్లు ఏర్పాటు చేయడం ద్వారా సహజ కాంతి, గాలి ప్రసరణకు ప్రాధాన్యత ఇచ్చారని, ఐదవ అంతస్తులో గ్రంథాలయం, ఆడిటోరియం, సమావేశ మందిరాలు ఏర్పాటు కానున్నాయని వీడియో ద్వారా సభలో ప్రదర్శించారు.ఆంధ్ర ప్రదేశ్ హై కోర్టు న్యాయమూర్తి మరియు జిల్లా పరిపాలనా న్యాయమూర్తి జస్టిస్ నినాల జయ సూర్య మాట్లాడుతూలి... ఇది నిజంగా మరపురాని సందర్భమని, జిల్లా న్యాయవ్యవస్థ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. ఈ మహత్తర రోజున గౌరవ ప్రధాన న్యాయమూర్తి సహా సుప్రీంకోర్టు న్యాయమూర్తులందరూ మన మధ్య ఉండటం మనందరికీ సూచకమన్నారు. ప్రస్తుతం కార్యక్రమంలో పాల్గొన్న లార్డ్‌షిప్‌లు సుప్రీంకోర్టు స్థాయికి చేరుకున్న విశిష్ట ప్రయాణం బార్ మరియు బెంచ్ సభ్యులందరికీ ప్రేరణ దీపస్తంభంలా నిలుస్తుందన్నారు. తిరుపతి న్యాయవాదులుగా మేము నిజాయితీతో, అంకితభావంతో మా విధులు నిర్వర్తిస్తామని హామీ ఇస్తున్నామని, న్యాయం వేగంగా, న్యాయంగా అందేలా కోర్టులకు అన్ని విధాలుగా సహకరిస్తామన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి, జిల్లా కలెక్టర్ గారికి, పోలీస్ శాఖకు, జిల్లా పరిపాలనకు వారి సహకారానికి ధన్యవాదాలు. ఈకార్యక్రమంలో పాల్గొన్న భారత ప్రధాన న్యాయమూర్తి, భారత సుప్రీం కోర్టు న్యాయమూర్తులు, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తులు, న్యాయాధికారులు, జిల్లా యంత్రాంగం, న్యాయవాదులు తదితరులకు ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రినిసిపల్ జడ్జి అరుణ సారిక ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా భారత ప్రధాన న్యాయమూర్తి, భారత సుప్రీం కోర్టు న్యాయమూర్తులు, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి,ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తులకు శాలువాలతో సత్కరించి పూలమాలలు వేసి శ్రీవారిప్రతిమలను బహుకరించి సత్కరించారు.